# పరికిణీ!!



తనికెళ్ళ భరణి

P A R I K I N I
Tanikella Bharani

First Edition : October 2000
Second Edition : April 2002
Third Edition : 2007
Fourth Edition : January 2011

© Tanikella Bharani

*Price :* ₹ 100/-
$ 10

*Cover Design :*
Ele Laxman

*Lay-out :*
Bnim

*DTP & Printing :*
Sri Sri Printers
Vijayawada - 2
Cell : 9490634849

*For Copies :*
Tanikella Bharani
8-3-678/6, Soundarya Lahari,
Pragathinagar, Yousufguda
Hyderabad - 45

# అంకితం

నన్ను కన్న తల్లి –
    తనికెళ్ళ లక్ష్మీనరసమ్మకూ
నన్ను భరించిన తల్లి
    తల్లావఝుల శిరీషగారికీ
నన్ను ఆదరించిన తల్లి
    రాళ్ళపల్లి స్వరాజ్యలక్ష్మిగారికీ
ఈ ముగురమ్మలకీ...
    మధ్యతరగతితనాన్ని
    మధురానుభూతిగా
    మిగిల్చినందుకు –
    కాళ్ళని కళ్ళకద్దుకుంటూ

– భరణి

# అనుభవ కవిత్వం

నక్షత్రం పేరు పెట్టినప్పుడు అతడు తెరమీద స్టార్ అవుతాడని ఎవరూ ఊహించి వుండరు. పేరులో ఏముంది అనుకుంటాం. పేరులోనే పెన్నిధి అని కొందరంటారు. ఇతనికి అత్యాశ ఎక్కువ. ఒక రంగంలో బాగా రాణిస్తున్నాడు కదా! అది చాలక కవిత్వాన్ని కూడా రానిస్తున్నాడెందుకు! మాలాంటి వాళ్ళకు త్రెట్ కదా!

నిజానికిదంతా వొట్టిదే! ప్రక్రియా భేదం ఉపరితల కెరకాలు మాత్రమే. అడుగుతత్త్వం అన్నింటికీ ఒక్కటే. అట్లాంటి అడుగును ముందడుగు వేయించాడు మా భరణి. భరణితో నాకు స్నేహం ఎట్లా కలిసిందో కలిసింది. కలవడానికి ముందు అతని నటనకు నేనభిమానిని. అదో పాయ. సత్యంసార్ అని నా క్లాస్‌మేట్‌కు ఇతనితో బాల్యానుబంధం వుంది. ఇది మరో పాయ. అతను నా కవితలు చదవడం యాదృచ్ఛికం కానేకాదు (పుస్తకాలు నేనేగా యిచ్చింది) అవి చదివి అతడు కలవరించి పలవరించడం, తన కవితలు తీగల ద్వారా నా చెవుల్లోకి ప్రసారం చేసి నా హృదయాన్ని నింపడం ఇది మూడోపాయ. భరణితో నా స్నేహం త్రివేణీ సంగమం. నేను వి.సి. అయినప్పుడు తాను కలెక్టరయినంత సంబరపడ్డాడో లేదో తెలియదు గాని యాక్టరయినంత సంబరం మాత్రం పడలేదు. ఎందుకంటే అతనప్పటికే యాక్టర్ కాబట్టి. నేను పదవిని చేపట్టేటప్పుడు బాడీగార్డ్‌లా నిలబడ్డాడు. "దేఖో భాయ్! హమారా గోపీ క్యాకర్ దిఖాయేగా కల్!" అన్నట్టుగా. అట్లా చాలా అల్లుకుపోయాం. భరణి అంటే నాకు ఇంకో అభిమానం ఏమిటంటే తెలంగాణా యాస అతని నోట్లో చాలా సహజంగా వుంటుంది. లష్కర్ (సికింద్రాబాద్)లో మాంకాళమ్మ గుడి పరిసరాల్లో పుట్టి పెరిగినవాడికి దాన్ని కృతకం చేయాల్సిన అగత్యం కలగలేదు. చిన్నప్పుడు అనుభవించిన పేదరికం అతనికి పెన్నిధిగా మారింది. కన్నీటి నిధులున్నవాడే ఎదుటివాడిని హాయిగా నవ్వించగలడు. ఎంత చిల్లరగా మాట్లాడతాడో ఎంత అల్లరిగా పోట్లాడతాడో. లోలోపల కల్లోల జలధుల పునాదులున్నవాడు భరణి.

అర్థమైంది కదా! భరణి అలాటిలాటివాడు కాదని. తన కవిత్వానికి ఓ రెండు మాటలు రాయమంటే సోది రాస్తున్నాడనుకోవద్దు. భరణి విషయంలో ఇలాగే రాయవలసి వుంటుంది. అతని కవిత్వానికి జీవితానికి ఎడంలేదు కాబట్టి.

అతని కవిత్వం నిత్యజీవిత సంఘటనల్లోంచి పేరిన మీగడ. అందుకే ప్రతి కవితకు అధః సూచికగా ఆ సందర్భాన్ని పేర్కొన్నాడు. కవిత్వంలోకి వెళ్ళే ముందు మళ్ళీ ఒక సంఘటన చెప్పక తప్పడం లేదు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఓ సంవత్సరం అతడు రచించిన నాటకానికి పురస్కారాన్నిచ్చింది. అప్పటి నిర్ణాయక కమిటీలో నేనూ వున్నాను. నేను నిమిత్తమాత్రుడినే కావచ్చు గానీ పాయసం రుచి తెలియని తెడ్డులాంటి సాధనాన్ని మాత్రం కాను. అప్పటికి నాకతనితో పరిచయం లేదు. తర్వాత ఎన్నాళ్ళకో రాసిపెట్టిన తేదీ దగ్గర మా కలయిక. భరణి సినిమా నటుడు కాకముందే నాటకాలు రాసినవాడు. నాటకం కోసం నిద్రాహారాలు మాని వెధవ తపస్సులన్నీ చేసినవాడు. నాటక రచయిత కవికాకుండా ఎలా వుంటాడు? కావ్యేషు నాటకం రమ్యం కదా!

ఇక కవిత్వంలోకి ప్రవేశిస్తున్నాను. భరణి రాసినవన్నీ చాలా వరకు మధ్యతరగతి కవితలు. అట్టడుగు వాళ్ళను మాత్రమే పట్టించుకొని మధ్యతరగతిలోని మాధుర్యాన్ని ఆస్వాదించనీయకుండా కంకణం కట్టుకున్నారు అప్పట్లో కొందరు ప్రగతివాదులు. మిడిల్‌క్లాస్ జీవితాన్ని గురించి చిత్రించడం అంత తేలికైన పనికాదు. ఆరుద్ర, తిలక్ ఆ పని బాగా చేశారు. ఇప్పుడు భరణి.

మధ్యతరగతి శాపగ్రస్త వర్గం. పరిమితమైన ఆదాయం, అపరిమితమైన కోరికలు లేదా అవసరాలు... రెంటికీ పొంతన కుదరని బాధావహ గౌరవరౌరవ సంఘర్షణ. '30–ఫస్ట్‌నైట్' కవితలో అన్నీ అవసరాలే

"ఆ – రాత్రి... నులకమంచం మీద
రెండు మూరల మల్లెపూలెందుకండీ !!
ఏ పాలకూరో – కొత్తిమీరో వచ్చేది గదా!!
అంటుంది భార్యామణి.

నవ్వాలో ఏడ్వాలో తెలియదు మనకి. ఈ స్థితిని ఏ రసంలోకి చేరుస్తారు? 'రసన' అనమంటాడు శ్రీశ్రీ. నేనయితే నీరసమంటాను. పైకి సరదాగా నడిచే మరో విషాద కవిత 'కన్యాకుమారి'. పెళ్ళి కావల్సిన పిల్ల పేదకలలు. ఇక్కడ భరణిలోని కవి విజృంభించాడు.

"ఎక్కడ పెళ్ళి భజంత్రీలు మోగినా
గుండెలో ముగ్గేసినట్టుంటుంది.
ఎసట్లో పోసే బియ్యం తలంబ్రాలు అవుతాయ్
ఓణీ మాటిమాటికీ జారుతుంది
ఎవరన్నా చూస్తారేమో అన్న భయం!
చూస్తే బావుణ్ణు అన్న కోరికా !
……………………………
చంద్రుడు బోరుకొట్టేస్తాడు చిత్రంగా…"

అక్షింతలు పడవు. వయస్సు ముదిరిపోతుంది. ఇది వాస్తవికత 'గుండెల్లో ముగ్గులతో' మొదలైన కవిత గుండెల్లో నిప్పులతో ముగియడం వస్త్వైకం సాధించిన బరువు.

గుండెల్ని పిండెయ్యటంలోనే ఉంది కవిత్వం ఘనత అంతా. చిన్నప్పుడు బాగా చదువుకోలేదే అన్న బాధ (గ్రాడ్యుయేట్)ను చూడండి.

"ఎప్పుడైనా దారిలో
చదువు చెప్పిన మాస్టారు కనిపిస్తే
కన్నీళ్ళతో కాళ్ళు కడగాలనిపిస్తుంది
ఆరోజే పేం బెత్తంతో
చదువుకోండ్రా చవటల్లారా అని
వీపెందుకు చిట్లకొట్టలేదు మేష్టారూ!!"
అని గట్టిగా ఏడవాలనిపిస్తుంది!!"
మనక్కూడా.

'కుక్కకుక్కలా పుట్టి కుక్కలాగే చస్తుంది' మరి మనిషి కుక్క బతుకు బతుకుతాడేమిటి? మనిషి మనిషిలా బతకాలి, మనిషిలా చావాలి. ఇది భరణి మార్కు పురుషసూక్తం (విశ్వాశ్వం).

"కళ్ళిచ్చినవాడు వొట్టిచూపే యిస్తే" ఆ కళ్ళకు విలువేముంది? వొట్టి చర్మ చక్షువులు.

"పగటి కన్నీటి బొట్టుపేరు సూర్యుడు
రాత్రి అశ్రుబిందువు పేరు చంద్రుడూ
మధ్యలో ఉండే ఏడుపు పేరే మనిషి!!

హాస్యమంటే నవ్వించడమే కాదు. జీవితంలోని విషాదాన్ని ఎగరేసి నవ్వడం. కన్నీళ్ళలో ఏకకాలంలో ఆనంద విషాదాలు రెండూ వున్నాయి. ద్వ్యర్థికావ్యం కన్నీరు. నిజానికి ఈ సంపుటిలోని ప్రతి కవితా ద్వ్యర్థి కవితే. అందుకే

"కన్నీటి బిందువుని
మించిన కావ్యం
నాకు కనపళ్ళేదు"

అని అనగలిగాడు భరణి. భరణి అనుభవ కవి. కవితలన్నీ అతడు మాట్లాడుతున్నట్టే ఉంటాయి. కాలరు బిగించుకుని మాట్లాడడు. కలలు వెదజల్లుతున్నట్టు, కన్నీళ్ళు ఆరబోసుకున్నట్టు మాట్లాడతాడు. ప్రతి కవిత కిందా అది రాసిన నేపథ్యం ఎందుకబ్బా అనిపిస్తుంది పఠితకి. ఇది చెప్పకపోతే ఇంకోరకంగా అర్థం చేసుకుంటారేమో అన్న భయం కాబోలు భరణికి. నిజానికి ఆ భయం అక్కరలేదు. అడుగు కనిపించేంత సెలయేళ్ళే కవితలు.

'చీర' కవితను ఇంత సుందరంగా ఈ భూప్రపంచంలో ఇంకెవరూ రాయలేదు. ఇది 'ఆరేసుకోబోయి పారేసుకున్న' చీర కాదు. ఇది జీవిత సంపుటి. నానా అవస్థలకూ రసాలకూ ప్రతీక. ఇది చదువుతుంటే నేను రాసిన 'బొంత' కవిత గుర్తొచ్చింది. ఆ కవిత భరణికెంతో నచ్చింది కూడా. 'వాత్సాయని' కవితను మొత్తం రూపకంలో నడిపించాడు. అది నిర్వహణ శక్తి. 'మూసీనది'ని ఎంతో గొప్పగా చిత్రించాడు భరణి. మూసిని మురికి కాల్వగా కాకుండా చరిత్రకు సాక్షిగా కొత్త దృక్కోణంతో చూశాడు. గోదావరిని జీర్ణించుకున్నవాడు ఏ నదినైనా మురిక్కాల్వ అనగలడా? ఇలా చెప్తూపోతే ప్రతి కవితనూ విశ్లేషించి భరణిని చావగొట్టొచ్చు. ఏదో రెండు మాటలు రాయమన్న పాపానికి ఇంత అఘాయిత్యం భావ్యం కాదు. ఇప్పటికే ఎరక్కపోయి అడిగాడు ఇరుక్కుపోయాడు. ఇక ముగిస్తాను. భరణీ! నీకు నా హృదయాభినందనలు.

**– ఆచార్య ఎన్. గోపీ**

వైస్ ఛాన్సలర్

శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## పసుపు...

భరణి నా కడుపున పుట్టడం నిజంగా
నా అదృష్టంగా భావిస్తున్నా–
కడుపార నినుగంటి పుణ్యాల ఫలమా!
జయము – జయము నీకు
శుభము నీకు

ఆశీః
మీ అమ్మ

# కుంకుమ...

ఈ మధ్య భరణి ఫోను చేసి 'పరికిణీ' కవితలు గురించి అభిప్రాయం రాయమనగానే యిదేమైనా ఆవకాయ కలపటవాఁ, చారులో పోపెట్టటవాఁ, నాకస్సలు అనుభవం లేని విషయమని మొహమాట పడ్డా, తప్పింది కాదు. నేనేమీ రచయిత్రిని కాదు. ఏదో నాకు తోచిన విషయాల్ని రాస్తున్నాను.

కాలక్రమంలో ఆవకాయ పెట్టడం భయంకరమైన కల; కారణం పప్పునూనె కన్నా '0' నెగెటివ్ నెత్తురు చవక! 'ఫస్టునైటు, కన్యాకుమారి'లతో కళ్ళు చెమరిస్తే, 'గ్రాడ్యుయేట్, గుమస్తా సూర్యుడు ' గుబులు పుట్టిస్తయ్. విశ్వాశ్వం చదివాక 'టోనీ' జ్ఞాపకం వచ్చి రెండు కన్నీటి చుక్కలు రాలాయి. ఎంతటి మూగబంధం! కుంకుమపువ్వు కన్నీరొలికిస్తే, చీర పన్నీటి అత్తరులని చిలికించింది.

సావిత్రి, రేఖ, స్వర్గం నుంచి నాన్నకి –

ఇలా ఎన్నో చిన్ని పొన్ని కుచ్చిళ్ళతో భరణి కుట్టిన ఈ పట్టు పరికిణీకి ఒక్కొక్క మడతలో విషాదం, వినోదం, శృంగారం, గారం, సరసం, అక్కడక్కడ చిటికెడు వేదాంతం! శరద్రాత్రిలో ఒప్పులకుప్ప చిరుమువ్వల సవ్వడి గాలికి లయబద్ధంగా మోగుతుంటే పొందే చక్కటి అనుభూతినిస్తున్నాయి.

ఇలాగే పదికాలాల పాటు భరణికా హిరణ్యగర్భరాణి తన సహకార పాణినందజేయాలని ఆశిస్తూ...

ఆశీస్సులతో

అమ్మ

**రాళ్ళపల్లి స్వరాజ్యలక్ష్మి**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=122**